# ఎం.ఫిల్. నియమ నిబంధనలు

యు.జి.సి. రెగ్యులేషన్స్ – 2016 ఆధారంగా ఎం.ఫిల్. కోర్సుకు సంబంధించి రూపొందించిన విధివిధానాలు.

1. సంబంధిత ఎం.ఎ. లో 55 శాతం (ఎస్.సి., ఎస్.టి. అభ్యర్థులకు 50 శాతం) మార్కులతో ప్రవేశ పరీక్ష ద్వారా ఎం.ఫిల్. కోర్సులో చేరవచ్చు. ప్రవేశ / అర్హత పరీక్షలో ఒపెన్ మరియు బి.సి. అభ్యర్థులకు 50 శాతం (ఎస్.సి., ఎస్.టి. , వికలాంగులకు విద్యార్థులకు 40 శాతం) మార్కులు పొందిన అభ్యర్థులు ఎం.ఫిల్ కోర్సులో ప్రవేశానికి అర్హులు.

2. ముందుగా నిర్ణయించిన ఎం.ఫిల్. సీట్ల సంఖ్యను మాత్రమే నింపాలి. పర్యవేక్షకుల స్పెషలైజేషన్, విద్యార్థుల పరిశోధనాసక్తి, పర్యవేక్షకుల వద్ద అందుబాటులో ఉన్న సీట్ల సంఖ్య ఆధారంగా, పద్ధతి ప్రకారం విద్యార్థులను పర్యవేక్షకులకు కేటాయించవలసి ఉంటుంది.

3. ఎం.ఫిల్. కోర్సుకు ఒక సంవత్సరం కాల పరిమితిని పాటించవలసి ఉంటుంది. ఈ కాలపరిమితి దాటిన విద్యార్థిని రెగ్యులర్ విద్యార్థిగా లెక్కించనవసరం లేదు. ఆ సీటుకు సంబంధించి పర్యవేక్షకుల వద్ద ఖాళీ ఏర్పడినట్లు భావించవచ్చు.

4. ఎం.ఫిల్. కోర్సులో ప్రవేశం పొందిన విద్యార్థులకు పరిశోధకవ్యాసం సమర్పించడానికి కాలపరిమితి పన్నెండు నెలలు. ఈ కాల పరిమితిలో పరిశోధకవ్యాసం సమర్పించడానికి సిద్ధంగా ఉన్న విద్యార్థులు కాల పరిమితికి ఒక నెల ముందుగానే పరిశోధకవ్యాసం సమర్పించవచ్చు. దీనివల్ల విద్యార్థులకు తదుపరి సంవత్సరం ఫీజు చెల్లించవలసిన అవసరం ఉండదు.

5. అనివార్య కారణాల వల్ల నిర్దేశించిన పన్నెండు నెలల కాలంలో పరిశోధకవ్యాసం సమర్పించలేని విద్యార్థులు అభ్యర్థించిన పిదప పర్యవేక్షకులు, శాఖాధిపతి/కేంద్రాధిపతి, పీఠాధిపతి ఆమోదంతో పరిశోధకవ్యాసం సమర్పించడానికి ఆరు మాసాల చొప్పున రెండు పర్యాయాలు గడువు పొడిగించవచ్చు. అయితే పొడిగించిన కాలానికి ఫీజు చెల్లించవలసి ఉంటుంది. పొడిగించిన కాలంలో సదరు విద్యార్థిని అంశకాలిక విద్యార్థిగా పరిగణించడం జరుగుతుంది.

6. పైన పేర్కొన్నట్లుగా పరిశోధకవ్యాసం సమర్పించడానికి ఆరు మాసాల చొప్పున రెండు పర్యాయాలు గడువు పొడిగించినప్పటికీ పరిశోధక వ్యాసం సమర్పించని ఎం.ఫిల్. విద్యార్థులు ఆ వెనువెంటనే రెండు సంవత్సరాల లోపు రీ–రిజిస్ట్రేషన్‌కు అభ్యర్థించాలి. అటువంటి వారి దరఖాస్తుల ను పర్యవేక్షకులు, T.A.C. (Thesis Advisory Committee) ధ్రువీకరించి సిఫారసు చేసిన పక్షంలో తదుపరి చర్య తీసుకోవడం జరుగుతుంది. వీరు రీ–రిజిస్ట్రేషన్, ఆ యా సంవత్సరాల ట్యూషన్ ఫీజులు విశ్వవిద్యాలయానికి చెల్లించాలి. ఆ కాల పరిమితి దాటిన పిదప వచ్చే దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల లోనూ అనుమతించడం జరగదు. రీ–రిజిస్ట్రేషన్ పొందిన కాలం నుంచి ఒక్క సంవత్సరం లోపుగా పరిశోధకవ్యాసం సమర్పించాలి.

7. అందుబాటులో ఉన్న పర్యవేక్షకుల సంఖ్య ఆధారంగా ప్రతి సంవత్సరం ముందుగానే ఎం.ఫిల్. విద్యార్థుల సంఖ్యను విశ్వవిద్యాలయం నిర్ణయించుకోవాలి. ఎం.ఫిల్. సీట్ల సంఖ్యను ముందుగానే నిర్ణయించి విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ ద్వారా, పత్రికా ప్రకటన ద్వారా వెల్లడించాలి. అందుబాటులో ఉన్న ఎం.ఫిల్. సీట్ల సంఖ్యను విస్తృతంగా ప్రచారం చేసి రెగ్యులర్‌గా ప్రవేశాలు కల్పించాలి.

8. ఎం.ఫిల్. ప్రవేశాలలో రాష్ట్రప్రభుత్వ రిజర్వేషన్ విధానాన్ని పాటించాలి.

9. ఎం.ఫిల్. కోర్సుకు ఒక సెమిస్టర్ కోర్స్ వర్క్ ఉంటుంది.

10. ఎం.ఫిల్. విద్యార్థులు కోర్సులో చేరిన తేదీ నుంచి ఆరు మాసాల లోపు పార్ట్-1 పరీక్ష రాయవలసి ఉంటుంది.

11. ఎం.ఫిల్. పార్ట్ - 1 పరీక్షకు ఏ విద్యార్థి అయినా ఫీజు చెల్లించి అనివార్య కారణాల వల్ల పరీక్షకు హాజరు కానట్లయితే లేదా ఫెయిల్ అయినట్లయితే ఆ తరువాతి విద్యాసంవత్సరంలో నిర్వహించే పార్ట్ - 1 పరీక్షకు ఒక్కసారి మాత్రమే అనుమతించడమవుతుంది. అలా అనుమతించిన రెండవ విద్యా సంవత్సరానికి వీరు ట్యూషన్ ఫీజు, పరీక్ష ఫీజు చెల్లించవలసి ఉంటుంది.

12. ఎం.ఫిల్. కోర్సు పాఠ్యాంశాల్లో విధిగా ఈ కింది నాలుగు అంశాలు ఉండాలి. అంటే అవసరమైన పక్షంలో తదనుగుణంగా ఇప్పుడున్న సిలబస్‌ని సవరించుకోవాలి. ఇందులోని మొదటి మూడు అంశాలు పేపర్ - 1 లోనూ, నాలుగవ అంశం పేపర్ - 3 లోనూ చేర్చవలసి ఉంటుంది.

అ) పరిశోధన పద్ధతులు

ఆ) పరిమాణాత్మక (క్వాంటిటేటివ్) విశ్లేషణ

ఇ) కంప్యూటర్ల అనువర్తనం

ఈ) పూర్వ పరిశోధనల సమీక్ష

13. పరిశోధకవ్యాస రచనలో ముందుకు సాగటానికి పార్ట్-1 పరీక్షలో కనీసం 5 5 శాతం మార్కులు పొందాలి.

14. క్రెడిట్ సిస్టమ్ ప్రవేశపెట్టిన తర్వాత ఎం.ఫిల్. కోర్సు చేస్తున్న విద్యార్థులు ఇతర విశ్వవిద్యాలయాలు / విద్యాసంస్థలలో లేదా మన విశ్వవిద్యాలయంలోని సోదర శాఖలలో అవసరం మేరకు, మాతృశాఖ అనుమతితో కోర్సువర్కు చెయ్యవచ్చు

15. ఎం.ఫిల్. కోర్సులో చేరిన విద్యార్థులు వారి పర్యవేక్షకులతో ఎల్లప్పుడు సత్సంబంధాలు కలిగి ఉండాలి.

16. ఈ కింది పరిస్థితుల్లో ఎం.ఫిల్. కోర్సులో ప్రవేశం రద్దవుతుంది.

అ) విద్యార్థి తన ప్రవేశాన్ని రద్దు చేసుకునేందుకు దరఖాస్తు చేసుకున్నప్పుడు

ఆ) విద్యార్థి కోర్సులో శ్రద్ధ వహించక ఎటువంటి అభివృద్ధి చూపించనప్పుడు

ఇ) పర్యవేక్షకుల అనుమతి లేకుండా కోర్సు మానివేసినప్పుడు

ఈ) అనుమతి పొందకుండా ఉద్యోగం చేస్తున్నప్పుడు

ఉ) గడువు లోపల పరిశోధకవ్యాసం సమర్పించలేక పోయినప్పుడు

ఊ) విద్యార్థి ప్రవర్తన విశ్వవిద్యాలయ నియమ నిబంధనల మేరకు లేనప్పుడు

ఎ) పార్ట్ – 1 పరీక్ష నిర్ణీత గడువు లోపల ఉత్తీర్ణులు కానప్పుడు

17. ఎం.ఫిల్. విద్యార్థులు పరిశోధకవ్యాసం సమర్పించడానికి ముందు ముసాయిదా పరిశోధకవ్యాసాన్ని తయారు చేసి T.A.C., ఆయా శాఖల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థుల సమక్షంలో దానిపై సెమినార్ ఇవ్వాలి. దానిపై చర్చజరిగి , అందులో వచ్చిన సలహాలు, సూచనల ఆధారంగా పర్యవేక్షకుడు అనుమతించిన మార్పులు, చేర్పులతో పరిశోధకవ్యాసం శుద్ధప్రతిని తయారు చేయాలి.

18. ఎం.ఫిల్. పరిశోధకవ్యాసం 100 పేజీలకు (పదాలకు) తక్కువకాకుండా ఉండాలి. ప్రతి విద్యార్థి తన పరిశోధకవ్యాసం ఎ4 సైజులో నాలుగు ప్రతులు పరిశోధక గ్రంథాలు ప్రచురించే ప్రామాణిక పద్ధతిలో డి.టి.పి. చేయించి INFLIBNET Co-Ordinator (శోధ్ గంగా ప్రాజెక్టు) వారు పరిశీలించి, ధ్రువీకరణ పత్రం ఇచ్చిన తరువాత మాత్రమే గ్రంథాన్ని సమర్పించాలి. పరిశోధకవ్యాసం సమర్పించేటప్పుడే పరిశోధకవ్యాసంతో పాటు ఒక సాఫ్ట్‌కాపీ (సి.డి.)ని కూడా విశ్వవిద్యాలయానికి సమర్పించాలి.

19. పరిశోధకవ్యాసం మొత్తంగా గానీ, దానిలో కొన్ని భాగాలు గానీ మరే ఇతర డిగ్రీల కోసం గానీ, డిప్లొమాల కోసం గానీ సమర్పించి ఉండకూడదు.

20. పరిశోధకవ్యాసం తెలుగులో గానీ, ఇంగ్లీషులో గానీ ఉండవచ్చు. సంస్కృత శాఖ విద్యార్థులవి సంస్కృతంలో కూడా ఉండవచ్చు.

21. పరిశోధకవ్యాసం సమర్పించే సమయంలో పీఠం నిర్దేశించే ధ్రువపత్రాలతో పాటు విశ్వవిద్యాలయానికి చెల్లించవలసిన ఫీజులన్నీ చెల్లించినట్లు, గ్రంథాలయానికి గానీ, హాస్టల్‌కు గానీ ఎటువంటి బకాయిలు లేనట్లు ధ్రువీకరణ పత్రం విధిగా సమర్పించాలి.

22. ఎం.ఫిల్. పరిశోధకవ్యాసాన్ని పర్యవేక్షకుడు , ఒకరు బయటి నిపుణుడు మదింపు (ఎవాల్యుయేట్) చెయ్యాలి.

23. ఎం.ఫిల్. పరిశోధకవ్యాసాలపై నిపుణుల నుంచి సానుకూలమైన నివేదికలు అందిన వెంటనే విద్యార్థులకు ఓపెన్ వైవా నిర్వహించవలసి ఉంటుంది.

24. ఎం.ఫిల్. డిగ్రీ అవార్డయిన తర్వాత డిగ్రీ సర్టిఫికెట్‌తో పాటు "యు.జి.సి. రెగ్యులేషన్స్ – 20 16" లో పేర్కొన్న మార్గదర్శక సూత్రాలను అనుసరించి డిగ్రీలు ఇస్తున్నట్లుగా ప్రొవిజనల్ సర్టిఫికెట్ లో పేర్కొనవలసి వుంటుంది.

25. ఇన్‌ఫ్లిబ్‌నెట్ వెబ్‌సైట్‌లో పెట్టడానికి వీలుగా పరిశోధకవ్యాసం సాఫ్ట్‌కాపీని విశ్వవిద్యాలయం పట్టా ప్రదానం చేసిన 30 రోజులలోగా విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘానికి విశ్వవిద్యాలయం సమర్పించాలి.

**గమనిక:**

1. 2017-18, 2018-19 విద్యా సంవత్సరాలకు ఎం.ఫిల్ కోర్సు ప్రవేశ ప్రకటన జారీ చేయడానికి ఆమోదిస్తూ, తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన నియమ నిబంధనల ప్రకారం NET/SLET/JRF కలిగివున్న వారికి సీట్లు కేటాయించిన తదుపరి మాత్రమే మిగిలిన వారికి ప్రవేశ పరీక్ష నిర్వహించాలని, తీర్మానించడమైనది. ప్రవేశ ప్రకటన యునివర్సిటి వెబ్ సైట్ ద్వారా ప్రవేశాలు ఆయా శాఖల వారు నిర్వహిస్తారు. అప్లికేషన్ ఫార్మ్ ను వెబ్ సైట్ లు pstucet.org & teluguuniversity.ac.in నుంచి డౌన్ లోడ్ చేసుకోవచ్చు.

NET/SLET/JRF ఉన్న వారిని కెటగిరి-'ఎ'గా భావించాలని, మిగతా వారిని కెటగిరి-'బి'గా భావించి, వారికి ప్రవేశ పరీక్ష 25 మార్కులకు ( Research Methodology & core subject, Time: 1 Hour) 25 మార్కులు UGC మార్గనిర్దేశాలను అనుసరించి అంటే P.G.Level (Max. 10 Marks – 70% and above : 10 Marks, 60% and upto less than 70% : 08 Marks, 50% and upto less than 60% : 06 Marks), Research Exposure (Max. 10 Marks – Project fellow(in sponsored Research Projects) : 03 marks per year of experience, Research Publications (as on the last date of application) : 01 mark per paper), Research Proposal & Interview Performance (Max. 5 Marks) పరిగణించాలని) స్టాండింగ్ కమిటీ తీర్మానించడమైనది.

2. 2017-18 విద్యా సం. ఎం.ఫిల్ కోర్సుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు, 2016-17 విద్యా సం. మరియు అంతకంటే ముందు పి.జి.కోర్సులో ఉత్తీర్ణులైన వారు మాత్రమే అర్హులు.

3. 2018-19 విద్యా సం. ఎం.ఫిల్ కోర్సుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు, 2018-19 విద్యా సం. మరియు అంతకంటే ముందు పి.జి.కోర్సులో ఉత్తీర్ణులైన వారు మాత్రమే అర్హులు.